# క్రైస్తవ సంఘాలకు దేవుడు పర్యవేక్షకులను లేదా అధ్యక్షులను ఇస్తాడు



ఈ అధ్యయనంలో

పరిచయం
కథ
పర్యవేక్షకులు లేదా అధ్యక్షులను గూర్చి బైబిల్ ఏం చెప్తుంది.
1. ప్రాచీన ఇశ్రాయేలు ప్రజలతో పాత నిబంధనలో
2. సువార్తలలో
3. యెరూషలేం సంఘంలో
4. అన్యజనుల సంఘాలలో
5. సంఘాలకు వ్రాయబడిన ఉత్తరాలలో
6. కాపరులకు వ్రాయబడిన ఉత్తరాలలో
7. క్రైస్తవులకు వ్రాయబడిన ఉత్తరాలలో
ఆచరించదానికి తగిన సలహాలు
పర్యవేక్షకులకు లేదా అధ్యక్షులకు ఎదురయ్యే ప్రమాదాలు
కథకు కొనసాగింపు
అభ్యాస కార్యక్రమం
ముగింపు

## పరిచయం

మీ సంఘం లేదా మీ సహవాసంలోని సభ్యులను అధ్యక్షునిగా పర్యవేక్షిస్తూ సరియైన విధంగా నడిపించదానికి సహాయం చేయమని, ఆవిధంగా చేయండం ఎలాగో బోధించమని పరిశుద్ధాత్మున్ని అడగండి.

## కథ

శిక్షకుడు అంటే విశ్వాసులకు శిక్షణ నిచ్చే నాయకుడు ఒక విశ్వాసితో “అప్పుడే పుట్టిన శిశువును ఎవరైనా పొలాలలో వదిలేసి తానంతట తాను పెరుగుతాడులే అనుకుంటారా?” అని ప్రశ్నిస్తాడు.

విశ్వాసి నవ్వి “లేదు తల్లిదండ్రులు ఆ బిడ్డను ఇంటికి తీసుకొనివచ్చి జాగ్రత్తగా సంరక్షిస్తారు” అంటాడు.

అప్పుడు శిక్షకుడు “ఒక గొర్రెల కాపరి తన గొర్రెలను ఇష్టం వచ్చినట్లుగా తిరగడానికి వదిలేస్తాడా?” అని ప్రశ్నిస్తాడు.

విశ్వాసి మళ్ళీ నవ్వుతాడు, “లేదు ఒక మంచి కాపరి తన గొర్రెలను సరియైన దారిలో నడిపిస్తూ తోదేళ్ళ నుండి కాపాడుతాడు. మంద అభివృద్ధి చెంది గొర్రెల సంఖ్య పెరిగినప్పుడు క్రొత్త కాపరులకు శిక్షణనిచ్చి తనకు సహాయకులుగా చేర్చుకొని గొర్రెలన్నిటికి సరియైన రక్షణ దొరికేలా చూస్తాడు” అని బదులిస్తాడు.

అప్పుడు శిక్షకుడు "అదే విధంగా క్రొత్త విశ్వాసులను కూడా సంరక్షించి జాగ్రత్తగా నడిపించేవారు అవసరం. ఆవిధంగా సంరక్షించే వారిని సరియైన దారిలో నడిపించేవారిని "పర్యవేక్షకుడు" అంటాం. పర్యవేక్షకులనే కాపరులనీ, పాస్టర్లనీ, పెద్దలనీ దైవసేవకులని కూడా అంటాం.

శిక్షకుడు మాట్లాడుతు, "మీ నగరంలో ఎంతోమంది యేసును వెంబడించడం ప్రారంభించారు. ఒక వేళ నేను మీకు తగిన శిక్షణనిస్తే మీరు వారికి బోధిస్తూ జాగ్రత్తగా సంరక్షిస్తూ వారికి పర్యవేక్షకులుగా ఉంటారా? అని ప్రశ్నిస్తాడు."

అందుకు విశ్వాసి "క్రొత్త విశ్వాసులకు సహాయం చేయడం నాకిష్టమే. కాని పర్యవేక్షకునిగా ఉండడం ఎలాగో నాకు తెలియదు. ఒక పర్యవేక్షకునిగా చేయవల్సిన పనులేవి? అని అడుగుతాడు.

"పర్యవేక్షకులను గూర్చి బైబిల్‌లో ఏమి వ్రాయబడిందో చూద్దాం" అని అంటాడు శిక్షకుడు.

## పర్యవేక్షకులను గూర్చి బైబిల్ ఏం చెప్తుంది?

### 1. ప్రాచీన ఇశ్రాయేలు జనాంగంతో పాత నిబంధనలో :

చాలా ఏళ్ళ క్రితం ఐగుప్తు నుండి తప్పించుకొని పోవడానికి ఇశ్రాయేలు ప్రజలకు శాశ్వతుడైన దేవుడు సహాయపడినప్పుడు, మోషే వారి ఏకైక నాయకుడు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు అతడు ప్రశ్నలకు జవాబులిచ్చి వారి తగవులు తీరుస్తూ ఉండేవాడు. అందువల్ల చాలా అలసిపోయేవాడు. అందరికీ సకాలంలో సహాయపడలేక పోవడం వల్ల ప్రజలు అసంతృప్తికి లోనై ఫిర్యాదు చేసేవారు.

మోషేమామ అతన్ని చూడడానికి వచ్చినప్పుడు మోషే తీరికలేకుండా ఎంత సతమతమౌతున్నాడో చూసి ఈ విధంగా సలహా ఇచ్చాడు :

> "నేను చెప్పేది విను. నీకు మంచి సలహా ఇస్తాను. దేవుడు నీకు తోడుగా ఉండునుగాక. నీవు దేవుని ముందు ప్రజల సమస్యలను నిషేధించాలి. ప్రజల ప్రతినిధిగా నీవు ఆయనతో మాట్లాడాలి. ప్రజలకు దేవుని ఆజ్ఞలను, కట్టడలను బోధించి, వారు వెళ్ళవలసిన మార్గమేదో, వారు చేయవల్సిన పనులేవో వారికి తెలియజేయాలి. ప్రజలలో దేవునికి భయపడి, నమ్మకంగా జీవిస్తూ అన్యాయపు సొమ్మును ద్వేషించే వారెవరో గుర్తించి, వారిని ఎన్నుకోవాలి. ప్రజలను వేయి మందిగాను, వందమందిగాను, పది మందిగానూ విభజించాలి. వారి మీద ఈ వ్యక్తులను నాయకులుగా నియమించాలి. వారు అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారికి న్యాయం తీర్చాలి. ప్రాముఖ్యమైన, లేదా క్లిష్టమైన సమస్యలేమైనా ఉంటే నీ దృష్టికి తీసుకొని రావాలి. కాని చిన్నచిన్న సమస్యలన్నీ వారే స్వయంగా పరిష్కరించాలి. నీతోపాటు వారు కొంత భారం పంచుకోవడం వల్ల పని ఒత్తిడి తగ్గి ప్రజలందరికీ న్యాయం తీర్చడం నీకు సులభమౌతుంది. నీవు ఇలా చేస్తే, దేవుడు నీకు ఆజ్ఞాపించినదంతా నెరవేరుస్తే నీ బాధ్యతలను దీర్ఘకాలం సహించగలుగుతావు. ప్రజలందరు శాంతి సమాధానాలతో తమ తమ గృహాలకు వెళ్తారు. అని అన్నాడు. కాబట్టి మోషే తన మామ మాటలను విని అతడు చెప్పిన ప్రకారం చేశాడు."(నిర్గమ 18:19–24)

**దయచేసి ఈ ప్రశ్నలకు సమాధానమివ్వండి.**

- పర్యవేక్షకులుండడం ఎందువల్ల ప్రాముఖ్యమైన విషయం?
- ఎటువంటి వ్యక్తులు పర్యవేక్షకులుగా ఉండగలరు?
- ఒక పర్యవేక్షకుడు బాధ్యత వహించవల్సిన వివిధ గుంపులలో ఎంత మంది చొప్పున ఉండవచ్చు?

### 2. సువార్తలలో :

తన ప్రజలకు వారిని ప్రేమించి, బోధించి, నడిపించేవారు కావాలని యేసుకు తెలుసు. తానే తన గొర్రెలకు మంచి కాపరినని ఆయన బోధించాడు.

"నేను గొర్రెల మంచి కాపరిని. తండ్రి నన్ను ఎలాగున ఎరుగునో అలాగేనేను నా గొఱ్ఱెలను ఎరుగుదును. నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును. మరియు గొఱ్ఱెల కొరకు నా ప్రాణము పెట్టుచున్నాను. ఈ దొడ్డివి కాని వేరే గొఱ్ఱెలును నాకు కలవు; వాటిని కూడ నేను తోడుకొని రావలెను. అవి నా స్వరము వినును. అప్పుడు మంద ఒక్కటియు, గొఱ్ఱెల కాపరి ఒక్కడును అగును. నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను. ఇందువలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు." (యోహాను 10:14–17)

యేసు మరణించి తిరిగిలేచిన తర్వాత తన శిష్యులకు కనిపించాడు.

"ఆయన సీమోను పేతురుతో "యోహాను కుమారుడవైన సీమోను, వీరికంటె నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా? అని అడుగగా అతడు అవును. ప్రభువా, నేను నిన్ను ప్రేమించు చున్నానని నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను; యేసు–నా గొఱ్ఱె పిల్లలను మేపుమని అతనితో చెప్పెను. మరల ఆయన–యోహాను కుమారుడవైన సీమోనూ, నన్ను ప్రేమించుచున్నావా? అని రెండవసారి అతనిని అడుగగా అతడు–అవును ప్రభువా, నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను; ఆయన నా గొఱ్ఱెలను కాయుమని చెప్పెను. మూడవసారి ఆయన–యోహాను కుమారుడవైన సీమోనూ నన్ను ప్రేమించుచున్నావా అని అతనిని అడిగెను. నన్ను ప్రేమించుచున్నావని నీవే యెరుగుదువని అతడు ఆయనతో చెప్పెను. యేసు–నా గొఱ్ఱెలను మేపుము... అని అతనితో చెప్పెను" (యోహాను 21:15–17).

ఆ తర్వాత పేతురు విశ్వాసులకు ఒక పత్రిక వ్రాస్తూ ఇలా అన్నాడు.

"తోటిపెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలుపరచబడబోవు మహిమలో పాలివాడనునైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను. బలిమి చేత కాక దేవుని చిత్త ప్రకారము ఇష్టపూర్వకముగానూ, దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనస్సుతోను, మీ మధ్య నున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి. మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక, మందకు మాదిరులుగా ఉండుడి. ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు" (1పేతురు 5:1–4).

**దయచేసి ఈ ప్రశ్నలకు జవాబివ్వండి**

- ఒక పర్యవేక్షకుని బాధ్యత కాపరి బాధ్యతను ఎలా పోలి ఉంది?
- పర్యవేక్షకుల కుండవల్సిన ధృక్పథం ఏది? వారి ఆలోచనా విధానం ఏవిధంగా ఉండాలి?
- దేవుని బిడ్డలపై పర్యవేక్షకులుగా పనిచేసే వారికి దేవుడు ఏ బహుమానమిస్తాడు?

## 3. యెరూషలేం సంఘంలో

యెరూషలేం సంఘంలో అపొస్తలులు తామే పర్యవేక్షకులుగా కూడా పనిచేశారు. అపొ.కా.4 మరియు 5 అధ్యాయాలు.

"అపొస్తలులు బహుబలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరి యందు అధికముగా ఉండెను. భూములైనను, ఇండ్లైనను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మినవాటి వెలతెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టుచువచ్చిరి. వారు ప్రతి వానికి వాని వాని అక్కరకొలది పంచిపెట్టిరి" (అపొ.కా.4:33–35). "ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహాసభ యెదుటనుండి వెళ్ళిపోయి, ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి.'' (అపొ.కా.5:41–42)

తర్వాత ఆ పన్నెండు మంది సమాజమంతటినీ పిలిచి, వారికి ప్రత్యేక బాధ్యతలను అప్పగించారు.

> "అప్పుడు పండ్రెండుగురు అపొస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహమును పిలిచి–మేము దేవుని వాక్యము బోధించుట మాని ఆహారము పంచిపెట్టుట యుక్తము కాదు. కాబట్టి సహోదరులారా, ఆత్మతోను, జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము. అయితే మేము ప్రార్థన యందును వాక్య పరిచర్యయందును ఎడతెగక యుందుమని చెప్పిరి." (అపొ.కా. 6:2–5)

యెరూషలేంలోని, అపొస్తలులు మరియు పెద్దలు వివాదములను జటిలమైన ప్రశ్నలను విని, ఆలోచించి నిర్ణయం తీసుకొన్నారు.

> "....వారితో విశేష వివాదమును తర్కమును కలిగినప్పుడు ఈ అంశము విషయమై పౌలును, బర్నబాయు తమలో మరికొందరును యెరూషలేమునకు అపొస్తలుల యొద్దకును పెద్దలయొద్దకును వెళ్ళవలెనని సహోదరులు నిశ్చయించిరి. కాబట్టి సంఘము వారును, అపొస్తలులును పెద్దలును వారిని చేర్చుకొనిరి. దేవుడు తమకు తోడైయుండి చేసినవన్నియు వారు వివరించిరి." (అపొ.కా. 15:2–4)

**దయచేసి ఈ ప్రశ్నకు జవాబివ్వండి :**

- పర్యవేక్షకులు నిర్వర్తించవల్సిన పనులేవి?

## 4. అన్యజనుల (యూదులు కానివారి) సంఘములలో

అంతియొకయ సంఘంలో పరిచర్య చేసే ప్రవక్తలు మరియు, బోధకులు క్రొత్త సంఘాలను స్థాపించడానికి అపొస్తలులను పంపించారు.

> "అంతియొకయలోనున్న సంఘంలో...ప్రవక్తలును, బోధకులును ఉండిరి. వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ – నేను బర్నబాను పౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేక పరచుడని వారితో చెప్పెను. అంతట వారు ఉపవాసముండి ప్రార్థనచేసి వారిమీద చేతులుంచి వారిని పంపిరి" (అపొ.కా. 13:1–3)

వారు క్రొత్త విశ్వాసులను తయారుచేసిన ప్రతిచోట పౌలు ఒక సహవాసాన్ని ఏర్పరచి, ఆ సహవాసానికి పెద్దలను లేదా నాయకులను నియమించాడు.

> "వారు ఆ పట్టణములో సువార్తను ప్రకటించి అనేకులను శిష్యులనుగా చేసిన తర్వాత......శిష్యుల మనస్సులను దృఢపర్చి, విశ్వాసమందు నిలకడగా ఉండవలెననియు అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి మరియు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి ఉపవాసముండి, ప్రార్థన చేసి వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి.'' (అపొ.కా. 14:21–23)

పర్యవేక్షకులు లేదా పెద్దలు, తమ్మును తాము కాపాడుకొంటూ తమ మందను తోడేళ్ళవంటి మోసగాళ్ళనుండి కాపాడాలి.

> "అతడు (పౌలు) ఎఫెసునకు వర్తమానము పంపి, సంఘపు పెద్దలను పిలిపించెను. వారు తన యొద్దకు వచ్చినప్పుడతడు వారితో ఇట్లనెను...దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందును గుర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్ళి పోయిన తర్వాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును. వారు మందను కనికరింపరు మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకరమాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు." (అపొ.కా. 20:17–18 మరియు 28–30).

**దయచేసి క్రింది ప్రశ్నలకు సమాధానమివ్వండి :**

- పౌలు పర్యవేక్షకులను లేదా పెద్దలను ఏమని హెచ్చరించాడు?
- పర్యవేక్షకులు లేదా పెద్దలు నిర్వర్తించవల్సిన మరికొన్ని పనులేవి?

**5. సంఘాలకు వ్రాసిన ఉత్తరాలలో**

సంఘాలకు మరియు సహవాసాలకు పెద్దలుగా, సేవను పర్యవేక్షించే వారుగా ఉండడానికి పరిశుద్ధాత్ముడు కొందరికి వరమనుగ్రహిస్తాడు, రోమా. 12; 1కొరింథి. 12; ఎఫెసి. 4; ఫిలిప్పీ. 1.

> "మన కనుగ్రహింపబడిన కృపచొప్పున వేర్వేరు కృపావరములు కలిగిన వారమైయున్నాము. గనుక...పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు. సంతోషముతోను పనిజరిగింపవలెను." (రోమా. 12:6–8) "మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను,... నియమించెను. (1కొరింథి. 12:28) పరిశుద్ధులు, సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులుగానూ, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను (ఎఫెసి. 4:13).

ఒక స్థానిక క్రైస్తవ సంఘంలో రెండు రకాల సేవకులుంటారు.

> "ఫిలిప్పీలో ఉన్న క్రీస్తుయేసునందలి సకల పరిశుద్ధులకును, అధ్యక్షులకును పరిచారకులకును...మన తండ్రియగు దేవుని నుండియు ప్రభువగు యేసుక్రీస్తునుండియు మీకు కృపయు సమాధానమును కలుగునుగాక." (ఫిలిప్పీ. 1:1–2).

వారు క్రైస్తవ సమాజానికి సేవ చేస్తారు. దానికి బదులుగా ఇతరులు వారిని గౌరవిస్తారు.

> "కెంక్రేతులో ఉన్న సంఘ పరిచారకురాలగు ఫీబే అను మన సహోదరిని, పరిశుద్ధులకు తగినట్టుగా ప్రభువునందు చేర్చుకొని, ఆమెకు మీ వలన కావలసినది ఏదైన ఉన్నయెడల సహాయము చేయవలెనని ఆమెను గూర్చి మీకు సిఫారసు చేయుచున్నాను. ఆమె అనేకులకును నాకును సహాయకురాలై యుండెను." (రోమా. 16:1–2) స్తెఫెను ఇంటివారు అకయ యొక్క ప్రథమఫలమైయున్నారనియు, వారు పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మునుతాము అప్పగించుకొని యున్నారనియు మీకు తెలియును. కాబట్టి సహోదరులారా అట్టివారికిని పనిలో సహాయము చేయుచు ప్రయాసపడుచు ఉండువారికందరికిని మీరు విధేయులై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను." (1కొరింథి. 16:15–16) ఎపఫ్రా అను మా ప్రియుడైన తోడిదాసుని వలన మీరు ఈ సంగతులను నేర్చుకొంటిరి. అతడు మా విషయములో నమ్మకమైన క్రీస్తు పరిచారకుడు (కొలస్సి. 1:7)

**దయచేసి క్రింది ప్రశ్నలకు సమాధానమివ్వండి :**

- పర్యవేక్షకులు తమ పనిని సరిగ్గా చేయగలసమర్థులుగా ఎలా మారుతారు?
- మంచి పర్యవేక్షకులుగ లేదా మంచి పెద్దలుగా పనిచేయువారిని విశ్వాసులు ఏ విధంగా గుర్తించగలరు?

**6. కాపరులకు వ్రాయబడిన ఉత్తరాలలో**

దేవుని వాక్యం బోధించడానికి వివిధ పరిచర్యలకు విశ్వాసులను సిద్ధపర్చడానికి మరియు క్రొత్త పర్యవేక్షకులను తయారు చేయడానికి పర్యవేక్షకులు తమ్మును తాము అంకితం చేసుకొంటారు.

> “నా కుమారుడా, క్రీస్తు యేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము నీవు అనేక సాక్షుల యెదుట నావలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము.” (2 తిమోతి 2:1–2).

ప్రతి పట్టణములో పెద్దల నియామకం జరగాలి.

> “నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని.” (తీతు 1:5–7)

పర్యవేక్షకులు లేదా పెద్దలు, వారి సహాయకులు, పరిచారకులు కొన్ని కనీస అర్హతలు కలిగిఉండాలి. 1 తిమోతి 3, తీతు 1.

> “ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించిన యెడల అట్టివాడు దొడ్డపనిని ఆపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది. అధ్యక్షుడగువాడు నిందారహితుడును...మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలుపటివారిచేత మంచి సాక్ష్యము పొందినవాడై ఉండవలెను.అలాగుననే పరిచారకులు, మాన్యులైయుండి...మరియు వారు మొదట పరీక్షింపబడవలెను. తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండవచ్చును. (1 తిమోతి 3:1–10)
>
> “నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము...ప్రతి పట్టణములోనూ పెద్దలను నియమించు నిమిత్తము నిన్ను విడిచివచ్చితిని. ఎవడైనను నిందారహితుడును...తాను హితబోధ విషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడు వారిమాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లు...బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను.” (తీతు 1:5–9)

కష్టపడి పనిచేసే పర్యవేక్షకునికి సంఘం జీతం చెల్లించగలిగిన స్థితిలో ఉంటే చెల్లించాలి.

> “బాగుగా పాలనచేయు, పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెను.” ఇందుకు, “నూర్చెడి ఎద్దుమూతికి చిక్కము, వేయవద్దు అని లేఖనము చెప్పుచున్నది. మరియు పనివాడు తన జీతమునకు పాత్రుడు.” (1 తిమోతి 5:17–18)

పర్యవేక్షకుడు పాపము చేస్తే అతన్ని బహిరంగంగా గద్దించాలి.

> లేక పెద్ద ఇద్దరు ముగ్గురు సాక్షులుంటేనే గాని పెద్దమీద, దోషారోపణ అంగీకరింపకుము ఇతరులు భయపడు నిమిత్తము పాపము చేయువారిని బహిరంగంగా గద్దింపుము (1 తిమోతి 5:19–20).

**దయచేసి ఈ ప్రశ్నలకు సమాధానమివ్వండి :**

- క్రొత్త పర్యవేక్షకులకు తమ పని నిమిత్తం ఏ విధంగా శిక్షణ ఇవ్వబడుతుంది?
- పూర్తి కాలం పర్యవేక్షకులుగా పనిచేయాలను కొనేవారికి ఉండవల్సిన అర్హతలేమిటి?

## 7. క్రైస్తవులకు వ్రాయబడిన ఉత్తరాలలో

ఇతరులకు బోధించే వారందరూ పర్యవేక్షకులు లేదా పెద్దలు కావాలని లేదు. ఎందుకంటే యేసును వెంబడించే వారికి పర్యవేక్షకులు మాదిరిగా ఉండాలి.

> “నా సహోదరులారా, బోధకులమైన మనము మరికఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి. అనేక విషయములలో మనమందరము తప్పిపోవుచున్నాము. (యాకోబు 3:1–2)

పర్యవేక్షకులు లేదా పెద్దలు రోగుల కొరకు ప్రార్థించాలి.

> "మీలో ఎవరైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువు నామమున అతనికి నూనెరాచి అతని కొరకు ప్రార్థన చేయవలెను. విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపర్చును. ప్రభువు అతని లేపును. అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును. మీ పాపములను ఒకరితోనొకరు ఒప్పుకొనుడి. మీరు స్వస్థత పొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్థన చేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహుబలముగలదై యుండును" (యాకోబు 5:14–16).

పర్యవేక్షకులు లేదా పెద్దలు అత్యాశతోగాక ఇష్టంగా, మనఃపూర్వకంగా సేవచేయాలి. మందకు మాదిరిగా ఉండాలి.

> "తోటి పెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలుపరచబడలోపు మహిమలో పాలివాడనైన నేను మీలోని పెద్దలను హెచ్చరించు చున్నాను. బలిమి చేతకాక దేవుని చిత్త ప్రకారము ఇష్టపూర్వకముగాను దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనస్సుతోను మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి. మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి." (1 పేతురు 5:1–3)

**దయచేసి ఈ ప్రశ్నలకు సమాధానమివ్వండి**

- పర్యవేక్షకుల బాధ్యతలేమిటి?
- పర్యవేక్షకునిగా లేదా పెద్దగా ఉండడం వెనుక ఉండవల్సిన సరియైన దృక్పథమేది?

## ఆచరించదానికి తగిన సలహాలు

చాలా వరకు ఒక క్రొత్త పర్యవేక్షకుడు పరిణితి చెందిన వ్యక్తియై ఒక కుటుంబస్థుడై ఉండి, తన కుటుంబాన్ని సరియైన మార్గంలో నడిపిస్తున్నవాడై ఉండాలి. ఒక సంఘాన్ని లేదా సహవాసాన్ని పర్యవేక్షించడం దాదాపుగా ఒకవ్యక్తి తన స్వంత కుటుంబాన్ని నడిపించినట్టుగానే ఉంటుంది. పెళ్ళికాని యౌవనస్థులకు అంతగా గౌరవం దొరకదు, మరియు వారికి ఇతరులను శ్రద్ధగా పట్టించుకోవడం రాదు.

క్రొత్త విశ్వాసులతో ఏర్పడిన క్రొత్త సంఘంలో లేదా క్రొత్త సహవాసంలో ఒక క్రొత్త విశ్వాసి పర్యవేక్షకుడుగా లేదా పెద్దగా ఉండడం మంచిది ఎందుకంటే అతడు వారిని అర్థం చేసుకొంటాడు. వారతన్ని గౌరవిస్తారు. అయితే క్రొత్త విశ్వాసికి "పర్యవేక్షకుడు" లేదా "సంఘపెద్ద" అన్న బిరుదు ఇవ్వకపోతే మంచిది. అతడు తన బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించే వరకు మరియు విశ్వాసులందరికి అతనిలో నమ్మకం కుదిరేంత వరకు అతన్ని "శిక్షణలో ఉన్న పర్యవేక్షకుడు" అని అంటే మంచిది.

తాత్కాలికంగా పర్యవేక్షకులుగా నియమించబడిన వారికి ఒకరు శిక్షణనిస్తూ మంచి నాయకునిగా అతన్ని తీర్చిదిద్దవల్సిన అవసరం ఉంది. శిక్షణ నిచ్చేవారు అధిక అనుభవం కలిగిన మరొక పర్యవేక్షకుడై ఉండాలి. అతడు శిక్షణలో ఉన్న పర్యవేక్షకున్ని తరచుగా కలుసుకొంటూ క్రింది విషయాలు పాటించాలి.

- అతని సంఘానికి లేదా సహవాసానికి ఏం అవసరముందో అతని ద్వారా వినాలి.
- తన సంఘానికి లేదా సహవాసానికి అతడు ఏ విధంగా సహాయపడదల్చుకొన్నాడో ఒక ప్రణాళిక తయారు చేసుకొనేలా సహాయ పడండి.
- అతనికి బైబిల్ నుండి బోధించండి.
- అతని సంఘం యొక్క ప్రస్తుతావసరాలను తీర్చడానికి సహాయపడే అధ్యయన పాఠాలను అతనికి కేటాయించండి.
- అతడు పాఠం అధ్యయనం చేస్తుండగా గమనించండి, దాన్ని గూర్చి అతడు మాట్లాడేలా చూడండి.
- అతనికవసరమైన మరియు అతడు నేర్చుకోవల్సిన మెళకువలను, బోధించి అతని సామర్థ్యాలను పెంపొందిచడంలో సహాయపడే కార్యక్రమాలను కలిసి అభ్యాసము చేయండి.

- శిక్షణలో ఉన్న పర్యవేక్షకుని కొరకు మరియు అతని సంఘం కొరకు ప్రార్థన చేయండి.
- సమస్యలతో ఎక్కువ సమయం గడపకండి. క్రొత్త సంఘంలో అభివృద్ధిపర్చవల్సిన కార్యక్రమాలు మరియు పరిచర్యలపై దృష్టిపెట్టండి.

ఒక క్రొత్త పర్యవేక్షకుడు తాను శిక్షణ తీసుకొంటూ ఒక సంఘాన్ని లేదా సహవాసాన్ని నడిపించడం ప్రారంభించిన తర్వాత కొన్ని రోజులకు అతడు కూడా మరొక పర్యవేక్షకునికి లేదా పెద్దకు శిక్షణనివ్వడం ప్రారంభించవచ్చు. తనకు శిక్షణనిచ్చిన పెద్ద నుండి అవసరమైన సలహాలను మరియు పాఠ్యాంశాలను తీసుకోవాలి. ఈ విధంగా శిక్షణలో ఉన్న ప్రతి పర్యవేక్షకుడు మరొక పర్యవేక్షకునికి శిక్షణనిస్తూ అనేక క్రొత్త సంఘాలు స్థాపించబడేలా చూడవచ్చు. ఈ విషయంలో మీకు సహాయపడగల కార్యక్రమం, పాఠ్యాంశాలలో అభ్యాస కార్యక్రమాలతో కూడిన "శిక్షణనివ్వండి మరియు విస్తరింపజేయండి" అనే కార్యక్రమం Pwr@trainandmultiply.com కు వ్రాసి మీ భాషలో పాఠ్యాంశాల కొరకు అడగండి.

పర్యవేక్షకునిగా ఒక సంవత్సరంపాటు శిక్షణ తీసుకొన్న తర్వాత అతని సంఘం వారుగానీ లేదా తల్లి సంఘంవారుగానీ అతని మీద చేతులుంచి ప్రత్యేకపర్చిన తర్వాత "పర్యవేక్షకుడు" లేదా "కాపరి" లేదా "సంఘపెద్ద" అని పిలవచ్చు. ఈ విధంగా ప్రత్యేకపర్చడాన్ని కొన్నిసార్లు "అభిషేకం" అని కూడా అంటారు. ఒకవేళ మీరు దానిని "అభిషేకం" అని అంటే, దాని కొరకు క్రొత్త నిబంధన ఏమి నిర్దేశించిందో దానిని పూర్తిచేయడంలో జాగ్రత్తపడండి. మానవులు నిర్దేశించే నియమాలను వాటికి జోడిస్తే అవి క్రొత్త సంఘం యొక్క అభివృద్ధిని నిరోధిస్తాయి మరియు వారు క్రీస్తుకు లోబడకుండా చేస్తాయి.

చాలా మంది ఒక క్రొత్త సంఘాన్ని స్థాపించి, దానిని పర్యవేక్షించి తాము బైబిల్ కాలేజికి వెళ్ళకముందు, ఆ సంఘం మరొక సంఘాన్ని స్థాపించేలా చూస్తారు.

ఒకవేళ ఒక సంఘం తమ నాయకునికి జీతం చెల్లించగలిగిన స్థాయికి ఎదిగితే, దాని సభ్యులు దశమ భాగాలను, కానుకలను చెల్లించి తమ పెద్దకు లేదా పర్యవేక్షకునికి జీతం చెల్లించాలి. ఆ విధంగా జీతం తీసుకొనే పర్యవేక్షకుడు లేదా "పెద్ద" పూర్తి సమయం ఈ సంఘం కొరకే పనిచేయాలి మరే వ్యాపారంలో చేరొద్దు లేదా ఇంకొక ఉద్యోగం కూడా చేయవద్దు.

## పర్యవేక్షకులకెదురయ్యే ప్రమాదాలు

కొన్నిసార్లు ఒక సంఘానికి చెందిన పర్యవేక్షకుడు ఏదైనా తప్పు చేయవచ్చు శోధనలను జయించడానికి సహాయం చేయమని పర్యవేక్షకులు తరచుగా దేవున్ని ప్రార్థించాలి. **పర్యవేక్షకులు సాధారణంగా లొంగిపోయే పాపాలు :**

1. పర్యవేక్షకులు తమతోపాటు విశ్వాసులను తీసికొని వెళ్ళొచ్చు.

   "నేను వెళ్ళిపోయిన తర్వాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును. వారు మందను కనికరింపరు మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు". (అ॥కా॥ 20:29–30)

2. పర్యవేక్షకులు పాపంచేస్తూ పట్టుబడవచ్చు.

   "ఇద్దరు ముగ్గురు సాక్షులుంటేనేగాని పెద్దమీద దోషారోపణ అంగీకరింపకుము. ఇతరులు భయపడు నిమిత్తము పాపము చేయువారిని అందరి యెదుట గద్దింపుము. విరోధి బుద్ధితోనైనను పక్షపాతముతోనైనను ఏమియు చేయక నేను చెప్పిన ఈ సంగతులను గైకొనవలెనని దేవుని యెదుటను, క్రీస్తు యేసు ఎదుటను ఏర్పరబడిన దేవదూతల ఎదుటను నీకు ఆనబెట్టుచున్నాను." (1 తిమోతి 5:19–22)

3. పర్యవేక్షకులు డబ్బు కొరకు దురాశపరులు కావచ్చు.

   "బలిమిచేతకాక దేవునిచిత్త ప్రకారము ఇష్టపూర్వకముగాను, దురాభాపేక్షతో కాక సిద్ధమనసుతోను మీ మధ్యనున్న దేవుని మీదను పై విచారణ చేయుచు దానిని కాయుడి. (2 పేతురు 5:2)

4. పర్యవేక్షకులు అధికారం చెలాయించవచ్చు.

   "మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరిలుగా ఉండుడి" (1 పేతురు 5:3)

5. పర్యవేక్షకులు తామే ప్రాముఖ్యతను పొందాలనుకోవచ్చు.

   "నేను సంఘమునకు ఒక సంగతి వ్రాసితిని. అయితే వారిలో ప్రధానత్వము కోరుచున్న దియొత్రెఫే మమ్మును అంగీకరించుట లేదు. వాడు మిమ్మును గూర్చి చెడ్డమాటలు వదరుచు, అది చాలదన్నట్టుగా సహోదరులను తానే చేర్చుకొనక, వారిని చేర్చుకొన మనస్సుగల వారిని కూడ ఆటంకపరచుచు సంఘములో నుండి వారిని వెలివేయుచున్నాడు" (3 యోహాను 9–10).

**దయచేసి ఈ ప్రశ్నలకు సమాధానమివ్వండి :**

- పర్యవేక్షకునిగా నీవు చేయకుండా ఉండవల్సిన పనులేవి?
- ఒక పర్యవేక్షకుని ప్రవర్తన బాగా లేనట్టయితే ఏం చేయాలి?

## కథకు కొనసాగింపు

విశ్వాసి శిక్షకునితో "ఒక కాపరి తన గొర్రెలను సంరక్షించినట్టుగా పర్యవేక్షకుడు దేవుని ప్రజలను జాగ్రత్తగా సంరక్షిస్తాడని నేను గ్రహించాను. ఒక పర్యవేక్షకునిలా ఉండాలంటే నేను ఏం చేయాలి?" అని అంటాడు.

శిక్షకుడు బదులిస్తూ "సరే నీవు చేయవల్సిన కొన్ని అభ్యాస కార్యక్రమాలు ఇవ్వబడ్డాయి. వాటిని ఎలా చేయాలో మనం కలిసి ప్రణాళిక తయారుచేద్దాం."

## అభ్యాస కార్యక్రమం

- పర్యవేక్షకుని కుండవల్సిన లక్షణాల జాబితా తయారుచేసి, నీకు సహాయం చేయమని దేవున్ని అడగు.
- నీవు పర్యవేక్షకునిగా సంఘంలో నడిపించవల్సిన కార్యక్రమాలన్నింటిని నిర్వర్తించడానికి ప్రణాళికలు తయారుచేసుకో వాటిలో ఈ క్రింది విషయాలు తప్పకుండా ఉండాలి.
  - సమస్యలను పరిష్కరించుట.
  - సంఘంలో సభ్యుల మధ్య మరియు వివిధ సంఘాల మధ్య సహవాసాన్ని పెంపొందించుట.
  - ప్రతి ఒక్కరు అన్ని కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ఒకరినొకరు సేవించగలుగునట్లు చిన్న చిన్న బృందాలను ఏర్పరచుట.
  - క్రొత్త సహవాసాలను, సంఘాలను స్థాపించుట.
  - క్రొత్త సంఘాల కొరకు క్రొత్త నాయకులకు శిక్షణనిచ్చుట.
- మీ సంఘానికి లేదా సహవాసానికి పర్యవేక్షకులను గూర్చి మరియు ఈ పాఠంలో ఇవ్వబడిన బైబిల్ వాక్యభాగాలను ఉపయోగించడం గూర్చి బోధించండి.
- మీ సంఘం నుండి క్రొత్తగా పర్యవేక్షకులుగా నియమించి శిక్షణనివ్వాలనుకొంటున్న వారిని ఎంపిక చేయండి.

**ముగింపు**

తన సంఘాలను, సహవాసాలను ప్రేమతోనూ, జ్ఞానంతోనూ పర్యవేక్షించేవారికి ప్రభువైన యేసు బహుమానమిస్తాడు. దేవుడు ఎవరినైతే పర్యవేక్షకులుగా ఉండడానికి పిలుస్తాడో వారికి పరిశుద్ధాత్ముడు ప్రత్యేక సామర్థ్యమిస్తాడు.

ఒక పర్యవేక్షకునిగా లేదా "పెద్ద"గా లేదా కాపరి బాధ్యతలు నిర్వర్తిస్తున్న నాయకునిగా మీ సంఘం లేదా సహవాసం దేవున్ని ప్రేమించడానికి ఒకరినొకరు ప్రేమించుకోవడానికి దేవుని వాక్యానికి లోబడడానికి సహాయం చేయాలి. అలాగే ఇతరులకు పర్యవేక్షకులుగా ఉండడానికి శిక్షణనిచ్చి క్రొత్త సహవాసాలు ప్రారంభించాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net